# ఓడిపోయిన పాప

'అమ్మా! అమ్మా యిలా రావే. ఒక్క పారి యిలా రావమ్మా!' దీనంగా మొహం పెట్టి ప్రాధేయపడుతూన్నట్టు పెరట్లో నించుని కేకేసింది ఆరేళ్ల పాప.

ఎందుకో అని ఆలోచించకుండానే వెళ్ళింది అమ్మ.

'ఏమిటే అమ్మా యిది.' పెరట్లో గోడ వారన కొత్తగా మొలిచిన ఒక జానెడు మొక్కను చూపెడుతూ ఆశ్చర్యంగా అడిగింది పాప.

అమ్మ నవ్వింది.

'ఇందుకా; ఏదో పెద్ద రాచకార్యం మించిపోతూన్నట్టు గావుకేక పెట్టావు. అదేదో మొక్క' అని విసుగ్గా అనేసింది అమ్మ.

'మొక్కంటే ఏం మొక్క?' అని మళ్ళీ ప్రశ్నించింది పాప.

'ఏం మొక్కో. నాకుమాత్రం ఏం తెలుసునే ఏదో గడ్డిమొక్క' అంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది అమ్మ

పాపం, పాప మొహం చిన్నబుచ్చుకుంది ఆమొక్కను మొటమొదట చూసినప్పుడే పాప చిన్ని మెదడులో అనేక ఆలోచనలు అల్లుకున్నాయి. నిజంగా అదే ఏదో పూలమొక్క యితే!......రాధావతీ వాళ్ళింట్లో పెద్ద పెరడుంది. వాళ్ళింట్లో ఎన్నో పూలచెట్లున్నాయి. తనింట్లో ఏ మొక్కలూ లేవు. మొక్కలు తెమ్మని ఎంత మొత్తుకున్నా అన్నయ్య తనమాట వినడు. అమ్మకూడా యింట్లో జాగా లేదని తిడుతుంది. రాధావతి రోజు కొకరకం పువ్వులు పెట్టుకొస్తుంది. ఏవేవో కొత్త కొత్త పేర్లు చెపుతుంది. అందర్నీ వూరిస్తుంది. వాళ్ళింట్లో యెన్నో మొక్కలున్నాయని దానికెంతో గర్వం......నిజంగా యిది కూడా కొత్త పువ్వుల మొక్కయి కొత్తరకం పువ్వులు పూస్తే...రాధావతి గర్వం అణిచేయొచ్చు. కాని ఛీ...అమ్మ ఎప్పుడూ యింతే. ఏదడిగినా తేలిగ్గా తోసిపారేస్తుంది. అన్నయ్యనడిగితే సరి...అనుకుని అన్నయ్యదగ్గరకు పరిగెత్తింది పాప.

'అన్నయ్యా! నీకో తమాషా చూపిస్తాను రా అన్నయ్యా' అంటూ అన్నయ్యను మొక్క దగ్గరకు తీసుకు వెళ్ళింది పాప.

'ఇదేం మొక్క అన్నయ్యా'. పాత ప్రశ్నే వేసింది.

'ఓస్ యిదా తమాషా' అన్నట్టు మొహం ముకుముకున్నాడు అన్నయ్య.

'ఏమో నాకూ తెలీదే. ఏదో పువ్వుల మొక్కే అయుంటుంది' అన్నాడు.

దాంతో పాపకు మొక్కమీద మోజు మరీ ఎక్కువయింది. అమ్మనడిగితే అమ్మకూ తెలియదన్నది. అన్నయ్యకూ తెలియదంటున్నాడు మరి. పైగా అదేదో పువ్వుల మొక్కే నంటున్నాడు. అంచాత యిదేదో కొత్త రకం పువ్వుల మొక్కే అయుంటుంది అనుకుంది పాప. అయినా వూరుకోలేదు. నాన్నని పిల్చి నాన్నకు చూపించింది అక్కయ్యను పిల్చి అక్కయ్య కూడా

## నిష్ఫల బ్రహ్మాజీ

చూపించింది. అక్కయ్య కూడా అదే అన్నది. దానికీ ఆమొక్క పేరు తెలియదుట. కాని పువ్వులుంటాయని చెప్పింది... ఇలాంటి మొక్క రాధావతీ వాళ్ళింట్లో వుంటుందా? ఎందు కుంటుందీ; ఎలా వుంటుంది? ఆ మొక్క తనింట్లోనే మొట్టమొదట పుట్టింది తనే అందరికన్నా ముందు చూసింది ఈ మొక్కను గోలెంలో వేసి చక్కా పెంచుతే పెద్దదై పువ్వులు పూస్తుంది. అప్పుడు దానికో కొత్త పేరు పెట్టి రాధావతికి చూపిస్తే; అప్పుడు దాని సంగతి చూడాలి! తెగ వుడుక్కు చస్తుంది ఒళ్ళో పిల్లలంతా పువ్వులకో సం ఆమె వెంట తిరగడం మానేసి తన జట్టు చేరతారు. అనుకుంటూ అమ్మ దగ్గరకు పరిగెత్తింది పాప

'అమ్మా నాకో గోలెం కొనిపెట్టవే' అమ్మ నడిగింది పాప.

'గోలెంకేనికే డబ్బులేవు పో' అన్నాది అమ్మ.

పాప కళ్ళల్లో కోపం జీరాడింది. అమ్మ మీద ఎంతైనా కోపం వచ్చింది.

తన పువ్వుల మొక్కకి-ముచ్చటైన తన పువ్వుల మొక్కకి గోలెం లేక పోతే యెలా?...

'అహాఁ అయితే నేనిహాళే అన్నం తినను తలదువ్వుకోను, నీళ్లు పోసుకోను. మాసుకో మరి...' అంటూ ఎవరినో వుద్దరించడానికి యివన్నీ అన్నట్టు బెదిరించింది పాప.

అమ్మ మాత్రం వూరుకుంటుందా?

'రక్షించావు నాకు చాకిరీ తప్పుతుంది. మానెయ్,' అన్నది.

'అయితే ఏడుస్తాను' అంటూ ఏడుపు లంకించుకుంది పాప.

ఈ ప్రయోగానికి మాత్రం అమ్మ తట్టుకోలేక పోయింది.

'చెరిలో జోరీగలా 'గీ' పెట్టకు తలీ. వెళ్ళి మీ నాన్నని డబ్బులడుగు' అన్నాది.

పాప కిలకిలా నవ్వింది. రివ్వున నాన్న దగ్గిర వాలింది. చేయవల్సిన మారాం చేసి డబ్బులు సంపాదించింది. పనిమనిషి చాత ఓ చిన్న గోలెం తెప్పించి, అక్కా తనూ కలిసి మొక్కను ఆరోజునే గోలెం లోకి మార్చేశారు. ఒక పూట మాత్రం మొక్క కొంచెం వాడినట్టయింది పాపం! పాప మొహం కూడా ఆ పూట వాడిపోయింది. మొక్క చస్తుందేమోనని బెంగపెట్టుకుంది. కాని మర్నాటి ఉదయాని కల్లా, మొక్క మాంచి వుషారుగా నిగనిగలాడుతూ నించుంది. పాప ఆనందంతో పొంగిపోయింది: కూనిరాగాలు తీస్తూ ముద్దుటగా గోలెం నిండా నీళు పోసింది పాలదాన్ని బతిమలాడి మేకగెత్తం తెప్పించి వేసింది. అప్పటి నించీ రోజల్లా మొక్క సంరక్షణతోనే పాపకు కాలక్షేపమయ్యేది.

కొన్నాళ్ళకి మొక్క పెద్దదై కొమ్మలు రెమ్మలూ పెట చక్కా గుబురుగా విస్తరించింది. దాంతోపాటే పాప ఆలోచనలు కూడా అధికమయ్యాయి 'ఈ మొక్క పేరేమిటి? ఏం పేరు పెట్టడం?' అని రాత్రింబగళ్లు అదేపనిగా ఆలోచిస్తూండేది ఆ సమస్యతోనే అమ్మనీ. అక్కనీ కూడా వేధిస్తూండేది 'ఎన్నేం చెప్పమంటావు? పువ్వులయినా పూయనీ చెప్తాను,' అనేది అక్క 'నే చెప్పేదేమిటి! నీకే తెలుస్తుందిలే' అనేది అమ్మ.... ఇలా కొంతకాలం గడిచింది నవంబరు నెల ప్రవేశించింది. ఒకనాటి వుదయం వున్నపాటున చెట్టు మొగ్గతొడిగి ఎర్రని పూవు పూసింది.

పాప ఆశ్చర్యానికంతు లేకపోయింది ..

'హాయ్ హాయ్ పువ్వు పూసింది. తన చిన్ని మొక్క ఎంచక్కా పూసింది! ఇన్నాళ్లకి!

పల్లెటూరినుంచి వచ్చిన ఒకడు తన స్నేహితుడితో చెన్నపట్నం బజారులో సాయంకాలమప్పుడు నడుస్తూ నడుస్తూ "అరె, ఇక్కడెక్కడో కీచురాయి 'గీ' పెడుతోంది" అన్నాడు.

"ఏమిటోయ్, ఇంత సందడిలో నీకు కీచురాయి అరుపు వినిపిస్తుం దేమిటి? ఏదోవిని కీచురాయి అనుకున్నావేమో" అన్నాడు స్నేహితుడు

"కాదు, కాదు, నాకు స్పష్టంగా వినిపిస్తుంటేనే. ఆగు, చెబుతా" అని పల్లెటూరివాడు జేబులోంచి రూపాయి తీసి పేవ్‌మెంట్ మీద ఖంగుమనేట్టు పడేశాడు

చుట్టుపక్కల నలభై అడుగుల దూరంలో ఎవరిపనిమీద వారు వెడుతున్న జనాభా యావత్తూ రూపాయి పడినవైపు చూశారు.

"నేను చెప్పలా. ఎవరికి ఏది అలవాటైతే అదే వినిపిస్తుంది మిగతావి వినిపించవు" అన్నాడు పల్లెటూరువాడు.

నవంబరు నెల రాగానే పూసింది పాప చిన్ని మెదడు ఒక్కసారి ఆలోచనలతో నిండిపోయింది. ఆమె ఆలోచనలకొక చక్కని పేరు స్ఫురించింది. బలే తన అందాల మొక్కకు అందమైన పేరు! పెద్ద అన్వేషణ సాగించి విజయంపొందిన దానిలా అంతులేని ఆనందంతో గంతులేసింది పాప.

'మొక్క పేరు తెలిసింది. తెలిసిందినాకు; నవంబరు మొక్క నవంబరు పూలు' అంటూ పకపకా కిచకిచా నవ్వుకుంది

'ఏమిటమ్మా అలా పొంగిపోతున్నావు' అన్నారు నాన్నారు.

'నా మొక్క పువ్వుపూసింది నాన్నా. ఎంచక్కా పూసిందనుకున్నావ్. చూడు మరి.' అంటూ నాన్నకు పువ్వు చూపించింది.

'అలాగా' అన్నారు నాన్నారు పూవువైపు చూసి.

'దానిపేరుకూడా తెలిసింది నాన్నా నాకు. ఆ పేరేమిటో చెప్పనా' అన్నది పాప గొప్పగా.

నాన్నారు నవ్వుతూ పాపను యెత్తుకుని ముద్దు పెట్టుకున్నారు.

'చెప్పమ్మా చెప్పు. ఏమిటా పేరు?' అన్నారు

'నవంబరు పూవు నాన్నా. నవంబరు చెట్టు' ఔనా?' అన్నది నాన్న చేతుల్లోంచి క్రిందికి జారుతూ.

ఆమె చెప్పింది కాదనగల ధైర్యం నాన్నకు లేకపోయింది.

'ఔనమ్మా! అదే,' అన్నారు పాపను క్రిందదించుతూ.

పాపకు ఆరోజు పర్వదినంలాగా తోచింది. అమ్మనీ అక్కయ్యనీ అన్నయ్యనూ-అందర్నీ ఒక్కసారి పెరట్లోకి యీడ్చుకెళ్ళి మొక్కని, దాని ఆకుల్లో మెరిసే పువ్వునీ చూపెట్టింది. తను కనిపెట్టిన పేరుకూడా వాళ్ళకి చెప్పింది అంతా నవ్వుకుని పూరుకున్నారు ఇంక, మిగిలిపోయిందల్లా బళ్ళో పిల్లలు చూడ్డం. ఆరోజు పాప అందరికన్నా ముందుగానే బళ్ళో హాజరయింది. పంతులుగారు పాపచేతులో సిరిమువ్వారు. కాని పాప ముందుగా వచ్చింది అందుకోసం కాదుగా. నేస్తాలందరికీ తన మొక్క సంగతి చెప్పేవరకూ మహా ఆత్రుతగా వుంది రాధావతి మాత్రం ఆపూట బడికి రాలేదు.

'ఒసే లలితా, ఒసే రాజేశ్వరీ, శాంతా, కమలా-అందరూ రండర్రా. మీకో మంచి సంగతి-బలే సంగతి చెప్తాను రండి, రండి' అంటూ అందర్నీ దండోరా వేసి పిలుచుకొచ్చింది.

'ఏమిటే పాపా; ఆ బలే వార్త? ఏమిటో చెప్పుమరి' అంటూ అందరూ పాప చుట్టూరా జేరారు. పాపకు మహా గర్వం వేసింది.

'చెప్పనా, చెప్పనా, చెప్పమంటారా' అంటూ మరీ వూరించింది.

'చెప్పితే వేగం చెప్పు మరి. మనమిలా గుమికూడడం పంతులుగారు చూశారంటే పేము బెత్తానికి పని తగుల్తుంది.' అన్నాది అందర్లోనూ కాస్త పొడవుగా వున్న రాజేశ్వరి

'చెప్పవేపాపా మరి చెప్పమంటూంటే,' అంటూ అందరూ ఒక్కసారి ప్రాధేయపడ్డారు.

దాంతో పాప కూడా యిక వుండబట్టలేక పోయింది.

'మా యింట్లోనర్రా ఒక కొత్తరకం - సరికొత్త రకం పువ్వులమొక్క చక్కని పువ్వు పూసింది అలాంటిపువ్వులమొక్క, అలాంటి పూలు యీ వూళ్ళో యీ దేశంలో, ప్రపంచంలో కూడా ఎవ్వరి యిళ్ళల్లోనూ మరి వుండవు తెలుసా! మరేం ఆ మొక్క మాయింట్లో దానంతటదే పుట్టింది' అన్నాది పాప

లలిత, కమల, రాజేశ్వరి ఆశ్చర్యంగా పాప ముఖంలోకి చూశారు

'నిజమేనటే' అని అంతా ఒక్కసారే అడిగారు.



# కడలేని కడలి

[సి. నారాయణరెడ్డి]

ఏమి పల్కుదును నా దేపాటి గొంతు ని
స్తంద్రమ్ముగా మ్రోగు సంద్రమ్ము ముందు?

ఒక రెండుమార్లు గొంతుక నెత్తితినో లేదొ
విమల గాంధర్వమ్ము వీగిపోయిన దనిరి.

ఒక రెండుతీర్ల గీతిక లాత్తితినో లేదొ
వాగ్దేవతకు మోము వాలిపోయిన దనిరి.
విశ్వమానవుల నిర్వేద వేదధ్వనుల
వినిపించు రత్నాకరుని ముందు నే నెంత?

బడబాగ్నులను గుండె యొడిలోన ముడుచుకొని
జల చామరముల విశ్వంభరను లాలించు
శివమెత్తికొనుచు వచ్చెడు వేదనోర్మికల
నొక మహాయోగి పోలిక నిగ్రహము సేయు
కడలి కెదురుగ నిలంబడినపుడు నేను వె
ల్వెలవోదు తెలవారువేళ దివ్యియలీల

తన తనువు నుప్పునీటను నిల్పి లోకాల
కలనాడె అమృతాంశు నర్పించినది కడలి.
బీజాత్మకమ్మైన పృథ్వి సాహస్రదళ
పద్మ మగుటకు కడలి ప్రత్యక్షమగు సాక్షి.

కడలి తరగల యౌగికముగ నాలోకింప
కనిపించు లిపికందగాలేని కావ్యాలు.
కడలి తరగలలోన యెడదల ప్రతిష్ఠించ
వినుపించు మహతికందని దివ్యనాదాలు

# ఓడిపోయిన పాప

'ఊఁ, అబద్దాలు చెప్పడానికి నాకేం పట్టింది. కావలిస్తే మీరంతా సాయంత్రం మా యింటికి రండి. చూపిస్తాను.' అన్నాది పాప దర్జాగా.

'అయితే అలాంటి మొక్క రాధావతీ వాళ్ళింట్లో కూడా లేదుటే!' అమాయికంగా అడిగింది కాంత. పాపకు పట్టరాని కోపమొచ్చింది.

'ఛెస్ చెవిటి మాలోకమా! అసలు ప్రపంచంలో నే యింకెక్కడా వుండదంటూంటే; రాధావతి ఏమైనా దేవతా! దాని మొహం! దాని కెక్కడిదీ? వాళ్ల నాన్న కూడా తేలేడు అలాంటి మొక్క' అన్నాది గర్వంగా, మహా పొగరుగా.

'అయితే చూడవల్సిందే, సాయంత్రం అందరం కలిసి వెళ్దామ్రా. రాధావతిని కూడా పిలుచుకెళ్దాం' అంది రాజేశ్వరి.

అందరూ వెళ్దామంటే వెళ్దాం చూద్దాం అని గంతులేశారు. ఆ పూటల్లా రకరకాల ప్రశ్నలతో పాపను వేధించుకు తిన్నారు. వాళ్లు. పాపకి మరీ ఏదో అఖండ రాజ్య పదవి అబ్బినట్టనిపించింది. వాళ్లు ఒకటడిగేసరికి తను పది ఎకరూ పెట్టింది.

'అయితే ఆ మొక్క పిల్లల్ని పెడుతుందా మరి.' అన్నాది ఒకమ్మాయి.

'ఓ బోల్లలుగా పెడుతుంది. అసలందికే మా నాన్నతో చెప్పి ఒకపాలం కొనిపించి దాన్నిండా పెద్దతోట నాటించుదామనుకుంటున్నాను. అప్పుడు మీకూ కావాలంటే పిల్లల్ని యిస్తాను లెండి' అన్నాది పాప, గుడ్లు గిరగిరా చక్రాల్లా తిప్పుతూ.

పిల్లలంతా పకపకా నవ్వారు పాపకూడా నవ్వేసింది; ఎందుకో తెలియకుండానే బడిగంట కొట్టగానే అందరూ పలకలూ పుస్తకాలూ తీసుకుని యిళ్ళకు బయల్దేరారు.

* * *

ఆ రోజల్లా అల్లరిచేయకుండా అమ్మ చెప్పినట్టు నడుచుకుంది పాప. సాయంత్రం అయ్యేసరికల్లా పిల్లలంతా పాపయింటికొచ్చి చేరారు. పాప కిదంతా ఘనవిజయంలా తోచింది. చాలాసేపు ఆ కబురూ యీ కబురూ చెప్పి వాళ్ళని వీధిగుమ్మంలోనే కూర్చోబెట్టి మరీ మరీ వూరించింది. ఆ తరవాత 'రండ్రా లోపలికి' అంటూ ముందు తను దారి చూపిస్తూ పెరట్లో మొక్క దగ్గరికి తీసుకు వెళ్ళింది.

వెళ్తూనే- 'అదిగో, అదేనర్రా మా నవంబరు మొక్క' అంటూ గోలెం దగ్గరకి పరుగెత్తింది. పిల్లలందరూ గోలెంచుట్టూ మూగారు. కొమ్మలూ, రెమ్మలూ పట్టుకు చూస్తూవుంటే మొక్క యెక్కడ వాడిపోతుందోనని లోలోపలే బెంగపెట్టుకుంది పాప.

కాని పైకి మాత్రం - 'మాడండర్రా చూడండి. ఎర్రగా కెంపులా ఎలా మెరిసిపోతోందో ఆ పువ్వు చూశారా!' అంటూ స్వంత డబ్బా వాయించుకుంది.

పిల్లలంతా నవ్వారు. రాధావతి అందర్నీ వెనక్కు నెట్టుతూ ముందుకొచ్చి చూసింది పుటుక్కున మూతి విరిచింది:

'ఓస్ యిదేనా, మహా గొప్పగా కోతలు కోస్తున్నావ్. ఈ రకం మొక్క మా యింట్లో లేదుకాని బెజవాడలో వున్న మా అత్తయ్యా వాళ్ళింట్లో నేనోసారి చూసాను ఇది డిసెంబరు మొక్క,' అన్నది.

పాపకు పట్టలేనంత కోపం వచ్చింది.



పండుగగాజులు

చిత్రకారుడు:—శీలంయతిరాజు, అబ్బినేని గుంటపాలెము.

'నీ మొహం పిచ్చివాగుడు వాగకు. ఇది డిశంబరు మొక్కం కాదు నవంబరు మొక్క. మీ అత్తయ్యకే కాదు. దేవతలకూడా ఇలాంటి మొక్క దొరకదు' అన్నది ఖచ్చితంగా ఖండిస్తూ.

రాధావతి అంతకన్నా మొండిఘటం. నీకు తెలియకపోతే సరా! ఇది డిశంబరు మొక్క. ఢంకా బజాయించి చెప్తాను,' అంది.

పాప కంతకన్నా పట్టుదల యెక్కువయింది.

'ఇది ముమ్మాటికీ నవంబరు మొక్క డిశంబరు మొక్క కాదంటే కాదు. డిశంబరు మొక్క డిశంబరునెల్లోనే పువ్వులు పూస్తుంది. అంతేకాని నవంబరులో యెందుకు పూస్తుంది? ఇది నవంబరు మొక్క కనక నవంబరునెల్లో పూసింది ఏమే రాజేశ్వరీ కదుటే?' అన్నది.

'కాదే పాపా! దాని పేరు డిశంబరు కాని అది నవంబరులోనే పూత ఆరంభిస్తుంది,' అన్నది రాజేశ్వరి. మిగిలిన పిల్లలంతా తెలబోయి చూశారు.

పాపం! పాప మొహం చిన్నబుచ్చుకుంది.

'కావాలంటే మీ అమ్మనడుగు మీ అక్కనడుగు. ఇంకెవరినైనా అడుగు, అది డిశంబరే, అంటూ ఛాలెంజ్ చేసింది రాధావతి.

ఈ తగవులాటంతా తమాషాగా చూస్తూ వరండాలో నించున్న అమ్మ, అక్కల దగ్గరకు పరిగెత్తింది పాప.

అమ్మ అటూ ఇటూ చెప్పకుండా టక్కరిగా చిన్న నవ్వు నవ్వి వూరుకుంది. పిల్లలంతా చల్లగా బయటికి జారుకున్నారు. ఓడిపోయిన పాప భోరుమంటూ వెళ్ళి మంచంమీద వాలిపోయింది. అమ్మ, అక్కా, అన్నయ్యా ఎంత బుజ్జగించినా, పాప అక్కసు తీరలేదు. ఆఖరుకి నాన్నగారొచ్చి ఒక్కమాట పాప చెవిలో చెప్పారు—

'చూడు పాపా! మనింట్లో మొక్క ఏదయితేనేం? అలాంటి మొక్క రాధావతికి లేదుగా! రేపట్నించీ అది ఆ మొక్క కోసం నిన్నే బ్రతిమాలుతుంది' అన్నారు.

పాప పకపకా నవ్వుతూ లేచి నాన్న వొళ్ళో దూరింది. ★

దేశసౌభాగ్యానికి జాతీయ ప్రోత్సాహము ఎంతో అవసరం
అలాగే ఆంధ్రాభ్యుదయానికి ఆంధ్ర సంస్థలను ఆంధ్రులు
ప్రోత్సహించుటకూడా చాలా అవసరం.
ఎల్లవేళలా మీ ఆరోగ్య రక్షణకు కలయు సమస్తమందులను
సరసమైన ధరలకు విక్రయించు ఏకైక
ఆంధ్ర సంస్థ
స్వామి సన్స్
మందుల వ్యాపారులు
అబిద్ రోడ్డు, హైదరాబాదు, (దక్కన్.) ఫోన్ 5498: